
# మంచిర్యాల జిల్లాల్లో రెండవ విడత సర్పంచ్ ఎన్నికల కోసం సెకండ్ ఫేజ్ నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

- మొదటి రోజు సర్పంచు పదవికి కి 114 కు 45 దరఖాస్తులు
- మొదటి రోజు వార్డ్ మెంబర్ల కు 996 కు 30 దరఖాస్తులు

8లో






ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 1-12-2025 | పేజీలు: 16



# పల్లెల్లో వేడెక్కుతున్న రాజకీయం

మామడ డిసెంబర్ 1 ( ప్రజా జ్యోతి)

మామడ మండలకేంద్రంలో పోన్కల్ గ్రామ స్థానిక ఎన్నికల వాతావరణం మరింత చురుగ్గా మారింది నామినేషన్ల ప్రక్రియ ముగింపుతోనే రాజకీయ రంగు మరింత ముదురి, త్రిముఖ పార్టీల మధ్య పోటీ కనిపిస్తోంది. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు తమ సర్పంచ్ అభ్యర్థులను రంగంలోకి దింపడంతో గ్రామం మొత్తం ఎన్నికల చర్చలతో నిండిపోయింది. ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా చిట్యాల లక్ష్మి, బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కొంద్రు భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా అలేఖ్య , ఇండిపెండెంట్ అభ్యర్థిగా కమల ఈసారి బరిలో నామినేషన్లు దాఖలు చేశారు.

2లో

# సైబర్ నేరాలకు అప్రమత్తతోనే అడ్డుకట్ట

- రాష్ట్రంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టా ప్" సైబర్ నేరాలను అడ్డుకోవ డానికి నూతన కార్యక్రమం ప్రారంభం
- సైబర్ నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది
- సైబర్ నేరగాళ్లు మోసగిస్తున్న తీరులలో ఏXఆధారిత మోసాలు, కస్టమర్ కేర్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ ము ఖ్యమైనవి
- ఈవారం 25 సైబర్ ఫిర్యాదుల స్వీకరణసైబర్ నేరానికి గురైన వెంటనే 1930 కి సంప్రదించాలి
- డిసెంబర్ మొదటి వారం నుండి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సై బర్ అవగాహన కార్యక్రమాలు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



5లో



8లో

# ధాన్యం తిని 40 గొర్రెలు మృతి

మరో పదిహేడింటికి అస్వస్థత కన్నీరుమున్నీరైన బాధితులు

# అతివేగమే బస్సు ప్రమాదానికి కారణం.

- వాహనాల వేగ నియంత్రణకు స్పీడ్ లేజర్ గన్ ల వినియోగం
- హైదరాబాద్ నుండి గోరఖ్ పూర్ వెళ్తున్న ప్రైవేటు బస్సు ప్రమాదానికి గురి
- ప్రమాద ఘటనలో ఇద్దరు మృతి
- బస్సు డ్రైవర్ పై నేరడిగొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన



**బోథ్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి):** వాహన ప్రమాదాలకు అతివేగం అజాగ్రత్త నిర్లక్ష్యంగా నడపడమే కారణమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఆదివారం తెల్లవారుజామున దాదాపు నాలుగున్నర గంటల సమయంలో హైదరాబాద్ నుండి ఉత్తరప్రదేశ్ లోని గోరక్ పూర్ కు ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేటు సింగ్ ట్రావెల్స్ బస్సు, నేరడిగొండ మండలంలోని బోథ్ ఎక్స్ రోడ్డు సమీపంలో బస్సు ప్రమాదానికి గురైంది . ఈ ప్రమాదంలో బస్సు కండక్టర్ తో పాటుగా నాలుగు సంవత్సరాల బాలుడు మృతి చెందారు. బాలుడి తల్లిదండ్రులకు తీవ్ర గాయాలు కావడంతో, ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు. బస్సు డ్రైవర్ అజాగ్రత్త అతివేగంతో నడపడమే కాకుండా బస్సు ను రోడ్డుపై వెళ్తున్న ఇతర వాహనం మధ్యలోకి వెళ్లి ఢీ కొట్టినట్లుగా ప్రయాణికులు అడ్డు చెబుతున్న వినిపించుకోకపోవడంతోనే ప్రమాదం జరిగినట్లుగా ప్రయాణికులు తెలిపినట్లుగా తెలిపారు. ఇద్దరి మరణానికి కారణమైన బస్సు డ్రైవర్ పై , బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు నేరడిగొండ పోలీస్ స్టేషన్ నందు డ్రైవర్ గోవింద్ ప్రసాద్ జైస్వాల్ పై కేసు నమోదు అయినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడం వల్ల ప్రమాదానికి గురవుతారని, అతివేగం ప్రాణాపాయమని తెలియజేశారు. జిల్లాలో ప్రమాదాలకు గురవుతున్న ప్రదేశాలలో రంబుల్ స్ట్రిప్స్, సూచిక బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. నిరంతరం వాహనదారులు హెచ్చరిక బోర్డులు ఉన్న ప్రదేశాలలో వేగాన్ని నియంత్రించి వాహనాలను నడపాలని సూచించారు. వీరి వెంట ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ , ఇచ్చోడా సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, మోటార్ ట్రాన్స్పోర్ట్ అధికారి హరీంద్ర కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ రవీందర్ కు పరామర్శల వెల్లువ



**నిర్మల్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):** జిల్లాకు చెందిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్, టీయుడబ్లుజె జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్ ఇటీవల మోకాలి చిప్ప శస్త్రచికిత్స చేయించుకున్నారు. విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించాలని చూడగ అప్పటికే జర్నలిస్ట్ రవీందర్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి స్వస్థలమైన నిర్మల్ పట్టణం చేరుకున్నారు. అనంతరం ఆదివారం అహ్మద్ ఇంతియాజ్ అలీ స్టేట్ కరెస్పాండంట్, ఇసాక్ అలీ ఇరువురు జర్నలిస్ట్ రవీందర్ ఇంటికి చేరుకొని యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సూచించిన ప్రకారం రెస్ట్ తీసుకోవాలని కోరారు. అలాగే వెంటనే కోలుకొని విధుల్లో చేరాలని అభిప్రాయ పడ్డారు.

# శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్యే



**బోథ్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి)** కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్ కుమారుల కేశకండన కార్యక్రమం మండల కేంద్రంలోని అశోక్ రెడ్డి కన్వెన్షన్ హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని మరింత బలో పేతం చేయాలి

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 30, (ప్రజా జ్యోతి):** అందరు కలిసికట్టుగా శ్రమించి జిల్లాలో పార్టీని మరింత బలో పేతం చేయాలని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ పిలుపు నిచ్చా రు. ఆదివారం పట్టణంలోని సెంట్రల్ గార్డెన్ లో జరిగిన జి ల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమా వేశానికి ఆయన హాజరయ్యా రు. పార్టీ కోసం కష్ట పడి పని చేసిన వారికి సముచిత స్థానం దక్కుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను బేస్ గా చేసుకొని గ్రామస్థాయి నుం డి బలోపేతం చేద్దా మన్నారు. పార్టీ కోసం అందరిని కలుపుకు పోతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జిల్లా గ్రంథాల య చైర్మన్ మల్లెపూల నర్స య్య, మాజీ ఎంపీ సోయం బా పూరావు, మాజీ ఎమ్మెల్యే రా థోడ్ బాపూరావు,బోథ్ అసెంబ్లీ ఇంచార్జ్ ఆడే గజేందర్, ఆసి ఫాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షు రాలు ఆత్రం సుగుణ, మాజీ జె డ్పిటిసి గోక గణేష్ రెడ్డి, గిమ్మ సతోష్ రావు జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





### కాంగ్రెస్ లో చేరికలు

స్థానిక సంస్థల ఎన్నికల ముం గిట కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి.ఆదివారం సాత్నాల మండలం మేడిగూడ (ఆర్ ) గ్రామంనుండి స్థానిక కాంగ్రెస్ నాయకులు దినేష్, ర వీందర్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, శ్యాం, రామన్న ఆధ్వర్యంలో పలువురు కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రె స్ పార్టీలో చేరారు. అలాగే బేల మండలం నుండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ గుండావ ర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరా రు. వారికి కండువాలు కప్పి పార్టీ లోకి స్వాగతించారు. అ నం తరం బేల గ్రామ పంచా యతీకి సంబంధించి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీ నివాస రెడ్డి అలాగే బ్లాక్ కాంగ్రె స్ అధ్యక్షుడు సంజయ్ గుండా వర్ పరిశీ లనలో సర్పంచ్ అభ్యర్థిగా పోట్లి వైశాలితో పా టు పలువురు వార్డ్ మెంబర్ అభ్యర్థులను ఖరారు చేసిన ట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ గిమ్మ సంతోష్ రా వు, మునిగెల విఠల్, రాందాస్ నాక్లే, మినుకు నారాయణ రె డ్డి, అల్లెట్టి నాగన్న, శ్రీలేఖ, రాంరెడ్డి, దేరా కృష్ణారెడ్డి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం

**బోథ్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి)**



: బోథ్ మండల కేంద్రానికి చెందిన గుండు కొమరయ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఈ పరిస్థితి లో అనారోగ్య బాధితున్ని కుటుంబ సభ్యులు వార్ధా ఆసుపత్రికి ఆదివారం తీ సు కె ళ్తు న్నా ర ని సమాచారంతో కాంగ్రెస్ నాయకులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన కుర్మే మహేందర్, గోర్ల రాజు యాదవ్, చట్ల ఉమేశ్, మెరుగు బోజన్న, అచుతానంద్ రెడ్డి, పాసుల చంటి, సాయన్న లు కలిసి కొమురయ్య కుటుంబానికి 8వేల ఆర్థిక సహాయం అందించి తమ మానవత్వ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ఒక్కరోజు సహాయం మాత్రమే కాదు అని అవసరం అయితే భవిష్యత్తులో కూడా పూర్తి సహాయం అందించడానికి తమ సంసిద్ధతను వ్యక్తపరిచారు.ముఖ్యంగా మానవత్వం ముందు రాజకీయాలు చిన్నవే అని ల ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలబడినప్పుడే నిజమైన సేవ అని పేర్కొన్నారు.

# పల్లెల్లో వేడెక్కుతున్న రాజకీయం

ఇది ఏమైనాప్పటికీ పోటీ మరింత ఆసక్తిగా మారనుంది. మూడు పార్టీలకు మూడు వేరు వేరు శైలులు, మూడు వేర్వేరు వాదనలు చివరికి ప్రజలే తీర్పు చెప్పబోతున్నారు. ప్రజల ఆశలు ఈసారి సర్పంచి ఎవరు? ఎన్నికలు అభ్యర్థుల మాటలు కాదు. వారి పని తీరుపై నమ్మకం, గ్రామం మారాలని ఆశ , ఇవే కీలకమని గ్రామ ప్రజలు భావిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

### జోరందుకున్న రాజకీయం

జోరందుకున్న రాజకీయం ఇప్పుడు ప్రజల దగ్గరే సమాధానం కోసం ఎదురుచూస్తోంది. సర్పంచ్ కుర్చీ ఎవరి వైపు మొగ్గుతుందో త్వరలో తెలనున్నది.



## ప్రజలు నిర్భయంగా ఓటు హ క్కును వినియోగించుకోవాలి

**మావల గ్రామ పంచాయతీ పరిధిలో ఫ్లాగ్ మార్చ్**

**ప్రజలలో పోలీసు పట్ల విశ్వా సం, నమ్మకం పెంచడానికి ఫ్లాగ్ మార్చ్ ల నిర్వహణ**

**పాల్గొన్న 60 మంది పోలీసు అధికారులు, సిబ్బంది**

**ఆదిలాబాద్ డిఎస్పీ యల్ జీవన్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 30, (ప్రజా జ్యోతి):** మావల మండలంలో రెండవ విడతలో భాగంగా గ్రామ పం చాయతీ ఎన్నికలు నిర్వహిస్తు న్న సందర్భంలో ఆదివారం మండల కేంద్రం లో ఆది లాబా ద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఆ ధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వ హించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ మావల మండల కేంద్రంలోని పుర వీధుల గుండా కొనసాగిం ది. ప్రజలలో పోలీసుల పట్ల వి శ్వాసం నమ్మకం పెంచేలా ఉం డడానికి ఫ్లాగ్ మార్చ్ లు నిర్వ హించడం జరుగు తుందన్నా రు. ఈ ఫ్లాగ్ మర్చి లో మావల పోలీస్ స్టేషన్ సిబ్బంది, 20 మంది స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు నిర్ణయం గా ఓటు హక్కును వినియోగిం చుకోవాలని సూచించారు. ఎ న్నికల నియమావళిని కచ్చి తంగా అమలు చేయడం జరు గుతుందని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మావల సీఐ కర్ర స్వామి, టూ టౌన్ సీఐ కె నాగ రాజు, ఎస్సైలు రాజశేఖర్ రెడ్డి, మనోహర్, యూనిస్ ఖాన్, సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## పంచాయతీ ఎన్నికల నామినే షన్ ల పరిశీలన పార దర్శకం గా సాగాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 30, (ప్రజా జ్యోతి):** జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతి ఎన్నికల నామి నేషన్, మొదటి విడత స్క్రూ టినీ ప్రక్రియలు పారదర్శకంగా సాగేందుకు సంబంధిత శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని కలెక్టర్ రాజర్షి షా సూచించా రు. ఆదివారం మావల మండ ల ఎంపీడీవో కార్యాలయం, అ లాగే ఇంద్రవెల్లి, ఉట్నూర్ మం డలాల గ్రామపంచాయతీ కా ర్యాలయాల్లో నిర్వహించిన ప రిశీలనలో ఆయన అధికారు లకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ నేటి నుండి ఆదిలాబాద్ గ్రామీణ%శీ%, మావల, బేల, జైన థ్, సాత్నాల, భోరాజ్, తాంసీ, భీంపూర్ మండలాల్లో రెండవ విడత నామినేషన్ ప్రక్రియ ప్రా రంభమైందని తెలిపారు. అభ్య ర్థులందరికీ హెల్ప్‌డెస్క్‌ల ద్వా రా పూర్తి మార్గదర్శకం, అవస రమైన పత్రాల వివరాలు స్ప ష్టంగా అందించాలని సంబంధి త అధికారులు చర్యలు తీసు కోవాలని అన్నారు. నామినే షన్ ప్రక్రియలో అభ్యర్థులు ఎ దుర్కొనే సందేహాలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించా రు. ప్రతి మండల కేంద్రంలో ఏ ర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ల వ ద్ద అభ్యర్థులు తమ నామినేష న్‌కు అవసరమైన పత్రాలు, ఫా ర్మాలిటీల గురించి పూర్తి వివర ణ పొందేలా చూడాలని అన్నా రు. స్క్రూటినీ సమయంలో ఏ వైనా లోపాలు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఈ పరిశీలనలో మావల మండల ప్రత్యేక అధికారి రా జలింగు, తహసీల్దార్ వేణు,ఎం పీడీఓ కృష్ణవేణి, ఇంద్రవెల్లి ఎం పీడీవో జీవన్ రెడ్డి, ఉట్నూర్ ఎంపీడీవో రామ్ ప్రసాద్, సం బంధిత ఆర్ఓలు, అధికారు లు, అభ్యర్థులు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# లారీని ఢీకొన్న ప్రైవేటు బస్సు






**ఇద్దరు మృతి మరికొందరికి తీవ్ర గాయాలు**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 30, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం బోథ్ ఎక్స్ రోడ్ వద్ద ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్ద రు మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిర్మ ల్ వైపు నుంచి ఆదిలాబాద్ వైపు ప్రయాణికులతో వెళుతు న్న ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సు ఓవర్ టేక్ చేయ బోయి లారీని డీ కొట్టింది. బోథ్ ఎక్స్ రోడ్ స మీపంలో జాతీయ రహాదారి పై జరిగిన ఈ ప్రమాదంలో బ స్సులో ఉన్న ఇద్దరు చనిపోయి నట్లు స్థానికులు తెలిపారు. ఈ బస్సులోని మరికొంత ప్రయాణి కులకు తీవ్ర గాయాలైనట్లు చె ప్పారు. జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో వల్ల జాతీయ రహదారి పై రోడ్డుకు ఇరువైపులా వందలాది వ హ నాలు నిలిచిపోవడం వల్ల రవా ణా వ్యవస్థ రాక పోకలు పూర్తి గా స్తంభించిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీ సులు వెంటనే సంఘటన స్థలా నికి చేరుకొని జరిగిన ఘటన తీరు తెలుసుకొని రోడ్డుపై స్తం భించి వాహనాలను పక్కకు జ రిపించి రాకపోకలను క్లియర్ చేశారు. ఈ ప్రమాదంలో చని పోయిన బస్సులోని ఇద్దరు వ్య క్తుల వివరాలు ఇంకా తెలియా ల్సి ఉంది. వీరంతా ఉత్తర్ ప్రదే శ్ కు చెందిన వారుగా స్థానికు లు పేర్కొంటున్నారు. గాయాల పాలైన వారందరినీ వెంటనే ఆ దిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తర లించారు. మృతి చెందిన వారి మృతదేహాలను కూడా ఆదిలా బాద్ రిమ్స్ ఆసుపత్రి కి తరలించారు. ఈ మేరకు నేరడిగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నా రు.

## అధిక సంఖ్యలో అభ్యర్థుల నామినేషన్లు బుజ్జగింపుల్లో అధికార కాంగ్రెస్




**ఖానాపూర్ నవంబర్ 30( ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ నియోజకవర్గం లో మొదటి విడత జరగనున్న ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ జన్నారం మండలాల్లోని వివిధ గ్రామాలు తండాల్లో గల సర్పంచ్ వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియ శనివారం సాయంత్రం తో ముగిసింది ఆదివారం, అభ్యర్థులు అన్ని పార్టీల సానుభూతిపరులు అధిక సంఖ్యలో నామినేషన్లు వేయడంతో వివిధ పార్టీలకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్, టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు జిల్లా పార్టీ అధ్యక్షులు రితీష్ రాథోడ్లు ఇప్పటికే ఆయా మండలాలకు సమన్వయకర్తలను నియమించారు అయితే సోమా, మంగళవారాల్లో స్క్రూటీని తో పాటు అభ్యర్థుల ఎంపిక సమర్థవంతులని ముంచి మిగతా వారిని ఉపసంహరించి గట్టి పోటీ గెలుపు గుర్రాలను ఎన్నుకోవాల్సిన బాధ్యత ఆయా పార్టీ నేతలపై ఉంది. డిసెంబర్ 3న తదిజాపితా సంబంధిత ఎన్నికల అధికాం ాలు ఫైనల్ చేస్తారు అయితే పార్టీ సింబల్ గుర్తులు లేకున్నా పార్టీ సానుభ ూతిపరులుగా పార్టీలు బలపరిచిన అభ్యర్థులు నిలిపి ప్రచారం చేసుకొని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఆయా ముఖ్య నియోజకవర్గ స్థాయి నాయకులతోపాటు, మండల గ్రామ, నాయకులపై ఎంతైనా ఉంది దీనికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం వల్ల ఎలాగైనా తన పట్టు సాధించుకొని జిల్లా అధ్యక్షునిగా నిర్మల్ జిల్లాలోని నిర్మల్ ముధోల్ తో పాటు తన సొంత నియోజకవర్గమైన ఖానాపూర్లో ఎలాగైనా పూర్తిస్థాయి మెజార్టీతో అధికార పార్టీ సానుభూ తిపరులని గెలిపించుకోవాలన్న పట్టుదలలో ఆదివాసి పోరు బిడ్డ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఉన్నారు కాగా పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లుగా హామీల విస్మరించిన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి తమ పార్టీ అభ్యర్థుల్ని గెలిపించుకునే దిశలో టిఆర్ఎస్ నాయకులు జాన్సన్ నాయక్ బిజెపి నాయకులు రితీష్ రాతోడ్లు సైతం తమ వ్యూహాలనురచించి ఆ పార్టీ మండల స్థాయి నాయకులను కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు. తుది జాబితా పూర్తయితేగానీ కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీల సానుభూతి పరుల వేచి చూడాల్సిందేనని ప్రజలు వ్యాఖ్యానిస్తారు

## నూతన కాంగ్రెస్ పార్టీ జిల్లా అ ధ్యక్షుడు నరేష్ జాదవ్ ని స న్మానించన గుడి హత్నూర్ నేతలు

**గుడి హత్నూర్, నవంబర్ 30, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ముఖ్య నాయకు ల సమావేశం జరిగింది. ఇట్టి సందర్భంగా ఆదిలా బాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్, కుమరం భీం ఆ సిఫాబాద్ జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, గుడిహత్నూ ర్ మండల కాంగ్రెస్ కమిటీ తర పున సన్మానించారు ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పా ర్టీ అధ్యక్షులు మల్యాల కరుణా కర్ జిల్లా కార్యదర్శి ఆసిఫ్ మా జీ మార్కెట్ కమిటీ సభ్యులు మజిద్, వైజాపూర్ మాజీ స ర్పంచ్ లక్ష్మణ్, మండల వైస్ ప్రెసిడెంట్ ఆరిఫ్ ఖాన్, మండ ల ప్రధాన కార్యదర్శి పవర్ రా జు, కర్యదర్శి ఎక్నాథ్ పటే ల్ ,గోవింద్ మండల ఎస్ సి సెల్ చైర్మన్ దుబ్బాక నరేష్, సురేష్, దొమ్మ టి కోశాధికారి రామారావ్ పటే ల్, హైమద్ పటేల్ ,జలీల్ శంకర్ గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలకు అప్రమత్తతోనే అడ్డుకట్ట

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 30, (ప్రజా జ్యోతి):** సైబర్ నేరాలను ప్రజల అప్ర మతతోనే అడ్డుకట్ట వేయగ లమని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్ తెలియ జేశా రు. దేశవ్యాప్తంగా సైబర్ నేరా లు పెరిగిపోతున్న నేపథ్యంలో, సైబర్ నేరగాళ్లు వినియోగి స్తు న్న నవీన పద్ధతులను ప్రజల కు అవగాహన కల్పించాలని సదుద్దేశంతో, రాష్ట్రంలో నూత నంగా ఫ్రాడ్ క ఫుల్ స్టాప్ అనే పేరుతో నూతన కార్యక్రమాన్ని డిసెంబర్ మొదటి వారంలో ప్రా రంభిస్తున్నట్లు, జిల్లా వ్యాప్తం గా ప్రత్యేకంగా అన్ని పోలీస్ స్టే షన్ ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈవారం జిల్లా సైబ ర్ క్రైమ్ కార్యాలయానికి 25 ఫిర్యాదులు రాగా వాటిని సం బంధిత పోలీసు అధికారులకు తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు. దేశంలో, రాష్ట్రం లో సైబర్ నేరగాళ్లు మోసగిస్తు న్న తీరులలో ముఖ్యమైనవి ఏ ఐ ఆధారిత మెసేజ్, డేటింగ్ యాప్స్ మోసాలు, జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, కస్టమర్ కేర్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, సెక్స్టార్షన్, బ్లాక్మెయిలింగ్, ఓటిపి ఫ్రాడ్, కేవైసీ అప్డేట్ ఫ్రాక్స్, లాంటివి ప్రస్తుత సమాజంలో చాలామంది అ మాయకులను మోసగిస్తున్న సై బర్ నేరగాల పద్ధతులు, సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చని, ఆర్థిక నేరాలలో వీలైనంత ఆర్థిక నష్టాన్ని జరగ కుండా ఆపవచ్చని తెలిపారు. సైబర్ నేరాలలో గోల్డెన్ హావర్ ముఖ్యమైనదని జాతీయ సైబ ర్ హెల్ప్ లైన్ నెంబర్ లేదా వె బ్సైట్ లో తమ ఫిర్యాదులను నమోదు చేసినట్లయితే ఆర్థిక నేరాలలో మోసపోయిన డబ్బు తిరిగి ఎక్కువ శాతం వచ్చేలా అవకాశాలు ఉంటాయని తెలి పారు.

**ఈవారం జిల్లాలో సైబర్ ద్వారా నమోదైన పలు ఫిర్యాదుల వి వరాలు**

ఆదిలాబాద్ ఒకటో పట్టణాల పోలీస్ స్టేషన్ కి చెందిన వ్యక్తి ఇన్స్టాగ్రామ్ లో దుస్తులు కొ నుగోలు చేసి రూ 1850 నకిలీ వెబ్సైట్ ద్వారా చెల్లించగా, అ తని అకౌంట్ నుండి 29600 రూపాయలను పోగొట్టుకోవ డం జరిగింది. నేరేడిగొండ మం డలానికి చెందిన వ్యక్తి కి లోన్ అందజేస్తామని, ఫోన్ ద్వారా ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని తెలపగా బాధితుడి వద్దనుండి రూ 3000 ను తస్కరించారు. ఉట్యూబ్, బిజినెస్, పార్ట్ టైం జాబ్ అంటూ టెలిగ్రామ్ మెసే జ్ ద్వారా మహిళలకు సంప్ర దించిన సైబర్ నేరగాళ్లు మహి ళ వద్దనుండి కొన్ని టాస్కులు కంప్లీట్ చేయాలి అంటూ 50 వేల రూపాయలను తిరస్కరించడం జరిగింది. ఆదిలాబాద్ పట్టణంలోని మహిళకు పిల్లల కు ఉచితంగా విద్యను అంది స్తామని మహిళ వద్ద నుండి మోసం చేసి 4500 రూపాయ లను తిరస్కరించడం జరిగింది. మావల మండలంలో వా ట్సాప్ లో వచ్చిన ఎస్బిఐ యోనో పేరుతో వచ్చిన నకిలీ ఏపీకే ఫైల్ ద్వారా బాధితుని అకౌంట్ నుండి 7వేల రూపాయలు సై బర్ నేరగాళ్లు దొంగలించడం జరిగింది.

# ఎస్సీలు లేని పెరిక పల్లి గ్రామంలో రిజర్వేషన్ సర్పంచ్ 2 వార్డు సభ్యులకు పడని నామినేషన్

**అధికారుల తప్పిదం గ్రామస్తులు ఆగ్రహం**

**ఖానాపూర్ నవంబర్ 30 (ప్రజాజ్యోతి):** ధికారుల వివిధ పార్టీల నాయకుల లోపం ఖానాపూర్ నియోజకవర్గంలోని దస్తురాబాద్ మండలం పెరిక పల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికలకు అన్యాయం జరిగి అధికారులపై గ్రామస్తులు విరుచుకుపడుతున్నారు వివరాల్లోకి వెళ్తే రిజర్వేషన్ల ప్రక్రియలో భాగంగా దస్తురాబాద్ మండలానికి చెందిన పెరికపల్లి గ్రామ స్థానాన్ని సర్పంచ్ సహా 2 వార్డులకు ఎస్సీలకు రిజర్వేషన్ చేశారు ఈ గ్రామంలో ఎస్సీలు లేని కారణంగా సర్పంచ్ 2 వార్డులకు ఎస్సీ అభ్యర్థులు లేక నామినేషన్లు వేయలేదు ప్రక్రియ ముగిసిపోయేంతవరకు జిల్లా ఎన్నికల అధికారులతో సహా వివిధ పార్టీ రాజకీయ నాయకులకు రాజకీయ నియోజకవర్గ మండల స్థాయి ప్రజాప్రతినిధులకు సైతం తెలియని వైనంతో పెరకపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నిక జరగకుండా నిలిచిపోయే పరిస్థితి నెలకొంది పెరిక పల్లి గ్రామస్తులు సైతం రిజర్వేషన్ల జాబితా వెలుపరచిన క్రమంలో సమయం ఉన్న తమ గ్రామంలో ఎస్సీలు లేరన్న విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారితో గాని జిల్లా కలెక్టర్ గాని స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియపరచకపోవడం దురదృష్టకరం. ఈ కారణం ఒక్కటైతే రాష్ట్ర జిల్లా స్థాయి ఎన్నికల అధికారులు రిజర్వేషన్ల ప్రక్రియలో మండల వారీగా తీసుకున్నప్పుడు ఎస్సీలు లేని గ్రామంలో ఎస్సీల రిజర్వేషన్ చేయడం ఎంతవరకు సమంజసం అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అయితే మా పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలవాల అన్నా తలంపుతో పట్టింపులు పౌరుషాలు చూపిస్తున్న వివిధ పార్టీల నాయకులకు పెరిక పల్లి గ్రామంలో రిజర్వేషన్ ఏ తరహాలో జరిగింది ఏం చేయాలన్న ధోరణి లేకపోవడం పట్ల ఆ గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు

**తప్పు సరిదిద్దుకునే అవకాశం ఉందాలిలి**

అత్యంత విజ్ఞానవంతుల జిల్లా అధికారుల తో పాటు పట్టు పరుపు నిలుపుకునే స్థాయిలో ఛాలెంజ్లు చేసే వివిధ పార్టీల నాయకులకు సైతం ఈ పెర్కపల్లి రిజర్వేషన్ పై ఊసు లేకపోవడం శోచనీయమని ప్రజలు ఆస్యాస్పదం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా మలి విడుతల్లో జరిగే ఎన్నికల్లో ఈ గ్రామ రిజర్వేషన్ను సరిదిద్ది స్థానిక సర్పంచ్ గ్రామపంచాయతీ వార్డుల రిజర్వేషన్లు సరిచేసి సర్పంచ్ గ్రామపంచాయతీ వార్డుల ఎన్నికలు నిర్వహించాలని పరిశీలకులు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల అధికారులను కోరుతున్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదివితేనే లక్ష్యసాధన సులభతరం

**మంచిర్యాల ,30,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** విద్యార్థులు ఇష్టపడి చదివితేనే ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించడం సులభతరం అవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులముల బాలికల కళాశాల, సంక్షేమ వసతి గృహాన్ని ఆదివారం జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ తో కలిసి సందర్శించారు . విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సులను ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ప్రభుత్వం విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత ప్రపంచంలో భారత్ దేశంలో మాత్రమే నైపుణ్యాలతో కూడిన యువత అందుబాటులో ఉందని, విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించి మంచి స్థానాల్లో స్థిరపడాలని ఆకర్షించారు. అనంతరం విద్యార్థులకు చలికాలం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె. ధర్మానంద్ గౌడ్, వసతి గృహ సంక్షేమ అధికారి డి.చందన, విద్యార్థినులు పాల్గొన్నారు.

# గోకుల్ ఇండస్ట్రీస్ దొంగతనం కేసును చేదించిన మావల పో లీసులు

**ముగ్గురు ప్రముఖ ఆస్తి నేరస్థు ల అరెస్టు**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 30, (ప్రజా జ్యోతి):** భారతీయ న్యాయ సంహిత (బిఎన్ ఎస్) సెక్షన్లు 331(4), 305 కింద నమోదైన ప్రధాన గృహ చోరీ, దొంగతనం కేసుల ను సిసిఎస్ ఆదిలాబాద్ సహా యంతో మావల పోలీస్ స్టేషన్ విజయవంతంగా ఛేదించింది విజయ్ కుమార్ అగర్వాల్ వ్రా తపూర్వక ఫిర్యాదు ఆధారంగా నవంబర్ 25 న కేసు నమోదు చేశారు. ఆదిలాబాద్లోని ద స్నాపూర్ ఇండస్ట్రియల్ ఏరి యాలో 'గోకుల్ ఇండస్ట్రీస్' యజమాని అయిన ఫిర్యాదు దారుడు, నవంబర్ 24 రాత్రి నుండి నవంబర్ 25 తెల్లవారు జామున మధ్య, ఇద్దరు గుర్తు తెలియని నేరస్థులు తన వ్యాపార సముదాయంలోకి చొర బడ్డారని నివేదించారు. దుం డగులు కార్యాలయ అల్మారా ను పగలగొట్టి రూ. 1,40,00 0/- నగదు, రూ. 25,000/- విలువైన సుమారు 1 కిలో వెం డి ఆభరణాలు, ఒక చెక్ బుక్ విలువైన ఆస్తి పత్రాలను దొంగి లించారు. అదనంగా, వారు కాంప్లెక్స్ లోపల ఉన్న దుర్గా మాత ఆలయంలోని విరాళాల పెట్టె (హుండీ)ను పగలగొట్టి సుమారు రూ. 10,000/- నగ దును దొంగిలించారు. కోల్పోయిన మొత్తం ఆస్తి విలువ సు మారు రూ. 1,75,000/ లని తేల్చారు

**అరెస్టులు రికవరీ**

దర్యాప్తులో, నవంబర్ 29, 2025న, మావల పోలీసులు, విశ్వసనీయ సమాచారం మే రకు, ఆదిలాబాద్లోని మా వ లలోని ఎల్వి ప్రసాద్ కంటి ఆ సుపత్రి ముందు ముగ్గురు నిం దితులను అరెస్టు చేశారు.

**అరెస్టు చేసిన నిందితులు**

ఎ1, మహమ్మద్ మోయిజ్ 24, సంవత్సరాలు, వృత్తి: ఆటో డ్రైవర్, న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ నివాసి, ఆదిలాబాద్. కోస్డిగ సాయి కుమార్, సాయి లు స/ని, వయస్సు: 22 సంవ త్సరాలు, వృత్తి: కూలీ, మైలా పూర్ నివాసి, బాసర, నిర్మల్ జిల్లా.ఏ3: షేక్ కలీమ్, షేక్ వ యస్సు: 21 సంవత్సరాలు, వృత్తి: పెయింటర్, శాంతినగర్ నివాసి, ఆదిలాబాద్ భైంసా అరెస్టు చేసిన ఈ నిందితుల వద్ద నుండి నేరానికి సంబంధిం చిన, దొంగిలించబడిన ఆస్తి, వస్తువులను స్వాధీనం చేసు కున్నారు: ఏ1 నుండి: రూ. 24,149/-, ఒక నల్ల ఒప్పో సెల్ ఫోన్, ఒక రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ (%ూ18దీ% 446 3).ఏ2 నుండి: రూ. 20,000/- నగదు, ఒక కార్బన్ మొబైల్ ఫోన్.ఏ3 నుండి రూ. 5,000/- నగదు (ఒక దొంగతనం నుండి ఆస్తిని అమ్మడం ద్వారా స్వీక రించబడింది) ఒక ఒప్పో మొబైల్ ఫోన్ లభించినట్లు తెలిపారు. విచారణలో, నిం దితులు గోకుల్ ఇండస్ట్రీస్లో జరిగిన దొంగతనంలో, అలాగే అనేక ఇతర ఆస్తి నేరాలలో పా ల్గొన్నట్లు అంగీకరించారు. ము ఖ్యంగా, ఏ1 (మహ్మద్ మో యిజ్) ఒక అపఖ్యాతి పాలైన అలవాటు పడిన ఆస్తి నేరస్థు డు, ఇందులో 60 కంటే ఎక్కు వ మునుపటి కేసులు ఉన్నా యి.అరెస్టు చేసిన నిందితు ల ను (ఎ1, ఎ2, ఎ3) లను జ్యు డీషియల్ రిమాండ్ కోసం ఆది లాబాద్లోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు.

# గ్రామ అభివృద్దే దేయం

**సారంగాపూర్, నవంబర్ 30,ప్రజా జ్యోతి:** యాకర్ పల్లి గ్రామ యువ నాయకుడు ప్రజా సేవకుడు వడ్లకొండ దివ్య నవీన్ ఆదివారం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ చేశారు. వీరు గతంలో పదవి లేకున్నా గాని గ్రామంలో దేవాలయం, పాఠశాల భవనం గాని ఏర్పాటు చేయడంలో చురుగ్గా పనిచేసి సొంత నిధులతో ఏర్పాటు చేశారని ఇప్పుడు సర్పంచ్ అభ్యర్థిగా బిసి రిజర్వేషన్ వచ్చిందని అందరి సహకారంతో ముందుకు వెళ్తానని సర్పంచ్ అభ్యర్థి దివ్య నవీన్ అన్నారు. సర్పంచ్ అభ్యర్థి వెంట గ్రామ పెద్దలు, వీడిసి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లాల్లో తొలి విడత దరఖాస్తుల ప్రక్రియ సజావుగా పూర్తి



**మంచిర్యాల ,30,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లాల్లో తొలి విడత సర్పంచ్ , వార్డ్ మెంబర్ల తొలి విడత దరఖాస్తుల ప్రక్రియను సంబధిత అధికారులు సజావుగా పూర్తి చేశారు . డిసెంబర్ 11 న జరిగే తొలి విడత సర్పంచ్ ఎన్నికల కోసం మొదటి ఫేజ్ నామినేషన్ గురువారం నుంచి అనగా నవంబర్, 27 నుంచి 29 వరకు దరఖాస్తులను జిల్లాలో స్వీకరించారు . జిల్లాలోని 16 మండలాలలో జరుగనున్న సర్పంచ్ ఎన్నికలకు మొదటి విడత జరుగుతున్న దండేపల్లి మండలం లో 31 సర్పంచు ఎన్నికలకు 171 మంది నామినేషన్ లను దాఖలు చేశారు . హాజీపూర్ మండలంలో 12 సర్పంచు ఎన్నికలకు 74 మంది, జన్నారం మండలంలో 29 సర్పంచు ఎన్నికలకు 170 మంది, లక్షట్టిపేట మండలంలో 18 సర్పంచు ఎన్నికలకు 103 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు . మొత్తం ఎన్నికలు జరుగుతున్న ఈ నాలుగు మండలాలకు కలిపి 90 సర్పంచులకు గాను 518 అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా వార్డ్ మెంబర్ల పదవులు 816 కాగా, నామినేషన్లు దండేపల్లి మండలం లో 278 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 576 మంది నామినేషన్ లను దాఖలు చేశారు . హాజీపూర్ మండలంలో 106 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 245 మంది, జన్నారం మండలంలో 272 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 543 మంది, లక్షట్టిపేట మండలంలో 160 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 385 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు . మొత్తం ఎన్నికలు జరుతున్న ఈ నాలుగు మండలాలకు కలిపి 816 వార్డ్ మెంబర్ల లకు గాను 1749 అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చెశారు. ఇక అసలు విషయానికి వస్తే నామనేషన్ వీరంతా ఉపసంహరణ తేది లోపు ఎంతమంది ఎన్నకల పోటీలో ఉంటారో లెక్క తేలాల్సి ఉన్నది . ఈ లోగ కాంగ్రెస్ పార్టీ తో పాటు బిజెపి, బిఆర్ఎస్ అలాగే ఈ ప్రాంతం లో ఉన్న సిపిఐ , బిఎస్పి లు అలాగే కొత్తగా వచ్చిన టి ఆర్పి పార్టీ లు ఇందులో ఎంతమందికి గాలం వేసి తమ వైపు లాక్కుంటారో అనే విషయం పై కూడా ఓటర్లు ఒక లుక్కు వేసి ఆసక్తిగా గమనిస్తున్నారు .బేర సారాలు అన్ని జిల్లాలతో పాటు ఈ జిల్లాలో కూడా మొదలు అయినట్లు వార్తలు గుప్పు మంటున్నాయి .

# సింగరేణి ప్రాంత యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలపడమే లక్ష్యం

- సీఎండీ శ్రీ ఎన్.బలరామ్
- "చెమట చుక్కలకు తర్ఫీదు కార్యక్రమ ప్రారంభోత్సవం

**మంచిర్యాల ,30,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సింగరేణి ప్రాంతంలో విద్యావంతులైన యువతీ, యువకులను జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దేందుకు సింగరేణి తరఫున కృషి చేస్తున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఆర్.సి.ఓ.ఎ క్లబ్, రుద్రంపూర్ లో ఆదివారం "చెమట చుక్కలకు తర్ఫీదు" పై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ముఖ్యంగా దేశ, విదేశాల్లో విద్యా, ఉపాధి అవకాశాలపై అవగాహన, స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల సందేశాల ద్వారా ఉన్నత లక్ష్యాలను ఎంచుకునేలా ప్రేరణ నింపేందుకు వీలుగా చెమట చుక్కలకు తర్ఫీదు పేరిట వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ల ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా ఈ కార్యక్రమంలో ద్వారా ప్రతిభావంతులైన యువత వద్దకు విషయ నిపుణులను తీసుకొచ్చి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో నిపుణులు, క్లౌడ్ సీల్స్ సంస్థ సీఈవో శ్రీనివాస్ పల్లె మాట్లాడుతూ, సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో వినూత్నమైనదన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన సత్తా చాటేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. తాను సింగరేణి విశ్రాంత కార్మికుడి బిడ్డనే అని, ఇప్పుడు లండన్‌లోనూ కార్యకలాపాలు నిర్వహించే కంపెనీని నిర్వహిస్తున్నాని తెలిపారు. శ్రమ శక్తికి నైపుణ్యాలను జోడించడం ద్వారా లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుందని స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ,ఎం) ఎం. తిరుమల రావు మాట్లాడారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం, అధికారుల సంఘం నుంచి వాసిరెడ్డి సీతారామయ్య, త్యాగరాజన్, నర్సింహారావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు సభాధ్యక్షత వహించి ప్రారంభోపన్యాసం చేశారు. జిఎం (పర్సనల్ ) జి.వి కిరణ్ కుమార్, ఎస్.ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, డిజిఎం (ఈ,ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, కార్పొరేట్ నుండి డి.జి.ఎం (పర్సనల్) బి.శివకేశవరావు, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఫైనాన్స్ మేనేజర్ ఎం రమేష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# బీసీల గొంతు కోసిన రేవంత్ రెడ్డి: బీసీ జేఏసీ నాయకుడు రూపునర్ రమేశ్ విమర్శ

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 30 ప్రజా జ్యోతి:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని నమ్మించి చివరకు వారి గొంతు కోసినట్లుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించారని బీసీ జేఏసీ కొమరం భీం%-%ఆసిఫాబాద్ జిల్లా చైర్మన్ రూపునర్ రమేశ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో నిర్వహించిన 'బీసీల రాజకీయ యుద్ధభేరి' సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%"% బీసీలపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని, నిజంగా బీసీల సంక్షేమం పై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షంతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తేవాలని రమేశ్ డిమాండ్ చేశారు. కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర ఫలితంగానే బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయకుండా ఎన్నికలకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. బీసీల పేరుతో పదవులు అనుభవిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఇప్పటికైనా తమ పదవులకు రాజీనామా చేసి బీసీలపై ప్రేమను నిరూపించాలని హెచ్చరించారు. లేదంటే బీసీల ఓటు బలం ఏంటో చూపించి, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా దిగ్బంధనాలు చేపడతామని ప్రకటించారు. "తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపింది బీసీలే. అదే స్ఫూర్తితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం కొనసాగుతుంది"న్నారు రమేశ్. సభలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడి లవ్‌కుమార్, బీసీ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు బొట్టుపల్లి ప్రశాంత్ సహా జిల్లా బీసీ నాయకులు శెండే నాందేవ్, అరుణ్, కిరణ్, తరుణ్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

**రామకృష్ణాపూర్, నవంబర్ 30( ప్రజాజ్యోతి):** కార్మిక శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట్ స్వామి జన్మదిన వేడుకలను పట్టణంలోని 13వ వార్డు గణేష్ నగర్లో రెల్లి సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ దేవాలయంలో వివేక్ వెంకట స్వామి పేరు మీద ప్రత్యేక అర్చన, పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కుల పెద్దలు మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి బడుగు బలహీన వర్గాల నాయకుడిగా పేదల పెన్నిధిగా,పేదల కోసం తపించే నాయకుడని అభివర్ణించారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెల్లి కుల సంఘ పెద్దలు, బంగారి ప్రసాద్, మీసాల పైడితల్లి, అప్పారావు, బంగారి లక్ష్మణ్, మహిళలు బంగారి అర్చన, రాజేశ్వరి, పద్మ, ఈశ్వరమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.





## అయ్యప్ప స్వాములకు అయ్యప్ప భిక్ష వితరణ చేసిన రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల ,30,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల పట్టణం హైటెక్ సిటీ గ్రౌండ్ లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కన్నె స్వామి రఘునాథ్ వెరబెల్లి , కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు . ఈ అన్న ప్రసాద వితరణ లో 2500 మందికి పైగా అయ్యప్ప స్వాములు , భక్తులు అన్న ప్రదానం స్వీకరించారు . అయ్యప్ప స్వామి ఆశీస్సులు మంచిర్యాల జిల్లా ప్రజల పై ఉండాలని అందరూ ఆరోగ్యంగా ఐశ్వర్యంగా ఉండాలని రఘునాథ్ స్వామి ఈ సందర్భంగా వారిని వేడుకున్నారు.

## అభయాంజనేయ ఆలయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పుట్టినరోజు ప్రత్యేక పూజలు.



**మందమర్రి, నవంబర్ 30(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలోని మారుతి నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలను అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానంద యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సదానంద యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలోనూ, చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధిలోనూ మంత్రి వివేక్ వెంకటస్వామి విశేష పాత్ర వహిస్తున్నారని అభినందించారు. మంత్రి గారు మరెన్నో పుట్టినరోజులు ప్రజాశీర్వాదాలతో జరుపుకోవాలని కోరుకున్నారు. తరువాత ఆలయంలో ప్రసాదాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**జైపూర్: నవంబర్ 30 (ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు అన్నదానంతో పాటు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు, డాక్టర్ వివేక్ వెంకటస్వామి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. రక్తదాన శిబిరాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మంత్రి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా చెన్నూరు అసెంబ్లీ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ కోసం డాక్టర్ వివేక్ చేసిన పోరాటం మరచిపోలేనిది. రాజకీయ ఒత్తిళ్లు బెదిరింపులు అడ్డంకుల మధ్య కూడా ఆయన నిలిచిన ధైర్యమే ఉద్యమానికి బలం అని ఆయన చెప్పారు. ఉద్యమం కీలక దశలో కేసీఆర్‌తో పాటు పలువురు నేతలను సోనియా గాంధీ వద్దకు తీసుకెళ్లి తెలంగాణ ప్రజల వేదనను వివరించిన సందర్భాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును సాధారణ ఓటింగ్‌కు బదులుగా 'వాయిస్ ఓవర్' ద్వారా



ఆమోదింపచేయాలన్న పట్టుదల కూడా వివేక్ వెంకటస్వామిదే అని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం బిల్లుకు మార్గం సుగమం చేసిందని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్‌కు సీఎం పదవి దక్కడంలోనూ వివేక్ కృషి తప్పక ప్రస్తావనీయమే అని ఇలియాజుద్దీన్ అన్నారు.

# ఘనంగా మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

**రామకృష్ణాపూర్ నవంబర్ 30( ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్మిక శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ, గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశీస్సులతోనే డీసీసీ అధ్యక్ష పదవి లభించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం జిల్లా స్థాయిలో సంస్థాగతంగా కృషి చేస్తానని అన్నారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకునేలా కార్యకర్తలు శ్రమించాలని పిలుపునిచ్చారు. అనంతరం రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, భూపతి రాజయ్య, జిల్లా ప్రతినిధి వాడ్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పల్లె దినేష్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ భువనగిరి రవీందర్,



ఎన్ఎస్‌యూఐ రామ్ సాయి, ఐఎన్‌టీయూసీ రాంబాబు, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, పలిగిరి కనకరాజు, కుర్మ సురేందర్, బత్తుల వేణు, పుల్లూరి కళ్యాణ్, కట్ల రమేష్, ప్రేమ్ సాగర్, ఎర్రబెల్లి రాజేష్, కొక్కుల సతీష్, మహిళా నాయకురాళ్లు పుష్ప, దీప, సృజన, రాజేశ్వరి, సునీత, శారద, వివిధ వార్డుల కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిర్పూర్(టి) స్థానిక సంస్థల ఎన్నికల క్లస్టర్లను అధికారుల తో కలిసి పర్యవేక్షించిన జెడ్పిసిఈఓ లక్ష్మీనారాయణ

**చీలపల్లి సర్పంచ్ స్థానానికి గేడం నాగేష్, వేంపల్లి సర్పంచ్ స్థానానికి కుమారస్వామి నామినేషన్ దాఖలు చేయగా**

**సిర్పూర్ (టి) 13వ వార్డు సభ్యుని స్థానానికి నామినేషన్ నమోదు చేసుకున్న తిరుపతి**

**సిర్పూర్ (టి) నియోజకవర్గం నవంబర్ 30, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో రెండో విడత స్థానిక సంస్థల ఎన్ని కల్లో భాగంగా 16గ్రామ పంచాయ తీల పరిధిలోని కేటాయించిన 6 క్లస్టర్లను సుప్రిండెంట్ తోటజీ, ఆర్వో శంషుద్దీన్,ఏఆర్ఓ రాకేష్, తహసిల్దార్ రహీముద్దీన్,ఎంపీ డీఓ, సత్యనారాయణ, ఎంపీఓ వినోద్ లతో కలిసి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జెడ్పి సీఈవో లక్ష్మీనారాయణ అనంతరం వారు మాట్లాడుతూ! మండల కేంద్రంలో 16 గ్రామ పంచాయతీల సర్పంచ్,144 వార్డ్ స్థానాలకు రెండు విడత ఎన్నికలో భాగంలో తొలి రోజు అధికారుల తో కలిసి 6 క్లస్టర్లను పర్యవేక్షించా మని అన్నారు. ఎన్నికల సామాగ్రి ని అందుబాటులో ఉంచుకోవాల ని ఎలాంటి అవాంఛనీయ ఘటన లు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు సజావుగా జరిగేందుకుసంబంధిత శాఖ అధికారులు ఏర్పాటు చేయా లని అన్నారు. తొలిరోజు వేంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానా నికి ఆత్మకూరి కుమారస్వామి, చిలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి గేడం నాగేష్, నామినేషన్ దాఖలు చేయగా సిర్పూర్(టి)13వ వార్డు సభ్యుని స్థానానికి నామినేషన్ నమోదు చేసుకున్న తిరుపతి రెండు సర్పంచ్ స్థానాలు, ఒక వార్డ్ మెంబర్ కలిపి ఈరోజు మూడు నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీఓ పి. సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్యూటీ అధికారులు,పంచాయతీ సెక్రటరీలు ప్రవీణ్,తిరుపతి లు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లాల్లో రెండవ విడత సర్పంచ్ ఎన్నికల కోసం సెకండ్ ఫేజ్ నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

- మొదటి రోజు సర్పంచు పదవికి కి 114 కు 45 దరఖాస్తులు
- మొదటి రోజు వార్డ్ మెంబర్ల కు 996 కు 30 దరఖాస్తులు



**మంచిర్యాల ,30,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** రెండో విడత 114 సర్పంచ్ ఎన్నికలకు మంచిర్యాల జిల్లాలో 7 మండలాల్లో ఆదివారం నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. డిసెంబర్ 14 న రెండవ విడత గా జరిగే సర్పంచ్ ఎన్నికల కోసం సెకండ్ ఫేజ్ నామినేషన్ ఆదివారం నుంచి ( నవంబర్ 30 ) దరఖాస్తుల స్వీకరణ జిల్లలో ప్రారంభం అయింది . మొదటి రోజైన ఆదివారం 45 మంది అభ్యర్థులు సర్పంచు పదవికి నామినేషన్ దాఖలు చేశారు. వివరాల ప్రకారం బెల్లంపల్లి గ్రామపంచాయతీలో 17 మంది సర్పంచ్ ఎన్నికలకు గాను 11 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు. భీమిని మండలంలో 12 సర్పంచు ఎన్నికలకు 4, కన్నెపల్లిలో 15 సర్పంచి ఎన్నికలకు 6, కాసిపేట మండలంలో 22 సర్పంచు ఎన్నికలకు 3, నిన్నెల మండలంలో 19 సర్పంచ్ ఎన్నికలకు 5, తాండూరు మండలంలో 15 సర్పంచి ఎన్నికలకు 8, వేమనపల్లి మండలంలో 14 సర్పంచి ఎన్నికలకు కూడా ఎనిమిది 8 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. ఈ 7 మండలాలకు కలిపి 996 వార్డ్ మెంబర్ల లకు గాను 30 మంది అభ్యర్థులు తొలిరోజు నామినేషన్లు దాఖలు చెశారు.వివరాల ప్రకారం బెల్లంపల్లి గ్రామపంచాయతీలో 156 మంది వార్డ్ మెంబర్ల ఎన్నికలకు గాను 6 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు. భీమిని మండలంలో 100 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 4, కన్నెపల్లిలో 130 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 1, కాసిపేట మండలంలో 190 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 5, నెన్నెల మండలంలో 158 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 3, తాండూరు మండలంలో 144 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు ఎన్నికలకు 10, వేమనపల్లి మండలంలో 118 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు ఒక్కరు వంతున వార్డ్ మెంబర్ల ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. వీటికి డిసెంబర్ 14 న ఎన్నికలు జరుగుతాయి .

## శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప మాలదారులు

**రామకృష్ణాపూర్, నవంబర్ 30( ప్రజాజ్యోతి):** పట్టణానికి చెందిన అయ్యప్ప మాలదారులు నలభై ఒక్కరోజుల మండల దీక్షను పూర్తి చేసుకుని ఆదివారం శబరిమల యాత్రకు భక్తి శ్రద్ధలతో బయల్దేరారు. స్థానిక విజయ గణపతి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో గురుస్వామి కృష్ణమూర్తి మాలదారులకు ఇరుముదికెట్టును కట్టించి స్వామి మాలధారణకు సంబంధించిన నియమ నిష్ఠలను మరోసారి వివరిస్తూ ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి భక్తులందరూ క్షేమంగా యాత్ర పూర్తిచేసి హరిహరపుత్రుడు అయ్యప్ప దర్శనం పొందాలని అన్నారు. వారి కుటుంబాలపై మణికంఠుడి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులు స్వామి శరణం అయ్యప్ప అంటూ శబరిమల యాత్రను ప్రారంభించారు. శబరిమల యాత్రకు




బయల్దేరిన భక్తులలో పొలం సత్యం, రమేష్, వేల్పుల సత్యనారాయణ, సురేష్, మూర్తి, శ్రీనివాస్, వేణు తదితరులు ఉన్నారు.

## ధాన్యం తిని 40 గొర్రెలు మృతి



చెన్నూర్ రూరల్, నవంబర్ 30 : జీవనాధారమైన గొర్రెలు వరిధాన్యం తిని మృత్యువాత పడగా, ఆయా కుటుంబాలు గుండెలవిసేలా రోదించాయి. ‘అయ్యో దేవుడా.. ఎంత పనాయే.. మేమెట్లా బతికేది’ అంటూ కన్నీరు పెట్టుకున్న తీరు అక్కడున్న వారిని కలచివేసింది. మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన గానవేన పోచయ్య, తుర్కపల్లి గ్రామానికి చెందిన బట్టి శ్రీశైలం, అక్కల పోచయ్యకు చెందిన గొర్రెలు శనివారం మేతకు వెల్లి వరి ధాన్యం తిన్నాయి. దీంతో 40 గొర్రెలు మృతి చెందగా, మరో 17 గొర్రెలు అస్వస్థతకు గురయ్యాయి. జిల్లా పశువైద్యాధికారి శంకర్, ఆస్నాద్, కత్తెరశాల పశువైద్యాధికారులు శ్రీనివాస్, సతీశ్ అక్కడికి చేరుకొని చికిత్స అందిస్తున్నారు. పీఏసీఎస్ చైర్మన్ చల్ల రాంరెడ్డి, యాదవసంఘం నాయకులు ఈర్ల మల్లికార్జున్ బాధితులను పరామర్శించారు. గొర్రెలు మృతి చెందడంతో తమ బతుకులు రోడ్డున పడ్డాయని, ప్రభుత్వం ఆదుకోవాలని యాజమానులు వేడుకుంటున్నారు.



క్యాతనపల్లి మున్సిపాలిటీ 9వ వార్డు కాంగ్రెస్ కార్యకర్త గోపతి బానేష్, బ్లడ్ ఆర్గనైజర్ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 50 యూనిట్ల రక్తాన్ని దానం చేసి, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ బ్లడ్ బ్యాంక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా బ్లడ్ ఆర్గనైజర్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ, రక్తదానం ఒక ప్రాణాన్ని కాపాడే మహత్తర సేవ అని పేర్కొన్నారు. మంత్రి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందకరమని తెలిపారు. సేకరించిన రక్తం తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు, చిన్నారులు, గర్భిణీ స్త్రీలు వంటి అత్యవసర అవసరాలున్న వారికి ప్రాణ రక్షణ కోసం వినియోగించబడుతుందని చెప్పారు.గోపతి బానేష్ రక్తదాతలకు ఐ.ఆర్.సి.ఎస్ బ్లడ్ బ్యాంక్ యాజమాన్యనికి, టెక్నీషియన్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, జిల్లా ప్రతినిది వడ్నాల శ్రీనివాస్, స్థానిక నాయకులు మేకల శ్రీనివాస్, మల్లేష్, గోలి శ్రీనివాస్, నాగరాజు, గడికొప్పుల తిరుపతి, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ప్యాడి సెంటర్ల పై అడిషనల్ కలెక్టర్ సందర్శన

**జైపూర్: నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :** ఐకెపి ప్యాడి సెంటర్లను జిల్లా అడిషనల్ కలెక్టర్ సందర్శించారు,జైపూర్ మండల పరిధిలోని గంగిపల్లి,శెట్టిపల్లి, కుందారం,నర్సింగాపూర్ లో ఉన్న ఐకెపి ప్యాడి సెంటర్లను ఆదివారం అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య,డిపిఎం (నాన్%-%ఫామ్)సారయ్య కలిసి పరిశీలించారు.సెంటర్లలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకొని, సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా, సెంటర్లు కూడా నష్టపోకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహణ జరగాలని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తేమ శాతం ప్రకారం అర్హులైన రైతుల ధాన్యం మాత్రమే పంపిణీ చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.ఈ పరిశీలనలో ఏపీఎం సంతోష్ కుమార్, సంబంధిత సీసీలు, సెంటర్ బుక్ కీపర్లు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

